www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 27 జనవరి 2023

5

పశ్చిమ గోదావరి

భీమవరం రావడం ఆనందంగా ఉంది

సినీనటి ఆమని

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని సినీనటి ఆమని తెలిపారు. మావుళ్లమ్మ అమ్మవారి 59వ వార్షిక మహోత్సవంలో సినీ నటి ఆమనిని నీరుల్లి, కూరగాయ పండ్ల వర్తక సంఘం, ఉత్తవ కమిటీ అధ్వర్యంలో సువర్ణ హస్తా కంకణంతో గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమని మాట్లాడుతూ 1992లో ఇవివి సత్యనారాయణ జంబలకిడి పంబ చిత్రంతో చిత్ర పరిశ్రమకు పరిచయం అయ్యానని, శుభలగ్నం ఆ నలుగురు వంటి ఎన్నో చిత్రాలు తనకు మంచి గుర్తింపు తీసుకొచ్చాయని తెలిపారు. భీమవరం రావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. 31 ఏళ్ల పాటు చిత్ర పరిశ్రమలలో నటించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మావుళ్లమ్మ నీరులే త్వరగా పండ్ల వర్తక సంఘం ఉత్సవ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో జిల్లా అభివృద్ధికి కృషి

గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ పి.ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

జిల్లాను అభివృద్ధి, సంక్షేమరంగాల్లో ముందుంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఓపెన్ టాప్ వెహికల్ ద్వారా కలెక్టర్, ఎస్‌పి యు.రవిప్రకాష్ వివిధ పెరేడ్ కవాతులను రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.శ్రీకాంత్ పర్యవేక్షణలో వేడుకలు నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎన్నోత్యాగాలు చేసిన తమ ప్రాణాలను అర్పించిన వారి త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జిల్లాలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రస్తుత సంవత్సరంలో 2.20 లక్షల మంది రైతులకు రూ.110 కోట్లను రైతు భరోసా సాయంగా అందించామన్నారు. రైతులకు రూ.6,183 కోట్ల రుణాలు అందించామన్నారు. 53,730 మంది కౌలురైతులకు రుణార్హత కార్డులు అందించి సాగుకు రుణాలిచ్చామని చెప్పారు. ఉచిత పంటలు బీమా పథకంలో 50,314 మంది రైతులకు రూ.వంద కోట్లు నష్టపరిహారంగా అందజేశామన్నారు. ఖరీఫ్‌లో 63,586 మంది రైతుల నుండి 3.66 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని చెప్పారు. అక్వారంగం అభివృద్ధికి నరసాపురంలో ఆక్వా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు శంకుస్థాపన చేశారన్నారు. జిల్లాలో ఉన్న 19 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతంలో 43,776 హెక్టార్ల విస్తీర్ణంలో ఆక్వా కల్చర్ ద్వారా ఈ సంవత్సరం ఇప్పటివరకు 1.64 లక్షల టన్నుల చేపలు, 1.46 లక్షల టన్నుల రొయ్యలు ఉత్పత్తి జరిగిందని, దేశంలోనే ఆక్వా ఉత్పత్తుల్లో ముందంజలో ఉన్నామన్నారు. 1,407 మత్స్యకార కుటుంబాలకు మత్స్యకార భరోసా కింద కోటీ 40 లక్షల రూపాయలను అందించామన్నారు. పశు సంపద అభివృద్ధికి 95,340 పశువులకు కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్ చేసి 33,710 మేలు జాతి దూడలను ఉత్పత్తి చేశామన్నారు. పశువులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించేందుకు ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక్కొక్క సంచార పశు వైద్యశాలను ఏర్పాటు చేశామని చెప్పారు. జిల్లాలో 30 అమూల్ పాల కేంద్రాలను ఏర్పాటు చేసి 845 మహిళా పాడిరైతుల నుండి రోజుకు 2,573 లీటర్ల పాల సేకరణ చేశామన్నారు. జిల్లాలో కాలువలు, డ్రెయిన్ల అభివృద్ధికి 135 పనులకు రూ.16.3 కోట్లు మంజూరు చేసి 44 పనులను పూర్తి చేశామని, 38 కాలువలు, నాలుగు డ్రెయిన్ల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జిల్లాలో 601 లేఅవుట్లను ఏర్పాటు చేసి 72,636 మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామన్నారు. జిల్లాలో 2,22,974 పెన్షనర్లకు ప్రతినెలా రూ.61 కోట్లు అందిస్తున్నామన్నారు. అలాగే జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక, అమ్మఒడి పథకాలను అమలు చేశామన్నారు. నాడు-నేడు కింద పాఠశాలల అభివృద్ధికి మొదటి, రెండు విడతల్లో 1,236 పాఠశాలను ఎంపిక చేసి రూ.158 కోట్లు కేటాయించామన్నారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు 19 వాహనాలు కేటాయించి వాటి ద్వారా వైద్య సిబ్బంది 1,406 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 64,556 మందికి చికిత్స చేశామన్నారు. ఆరోగ్యశ్రీలో 33,897 మంది పేదలకు రూ.74 కోట్ల విలువ కలిగిన శస్త్ర చికిత్సలు ఉచితంగా నిర్వహించామన్నారు. జగనన్న వసతి దీవెనలో 61,026 మంది విద్యార్థులకు రూ.52 కోట్లు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి యు.రవిప్రకాష్, జెసి జెవి.మురళీ, జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాసరావు, ఎంఎస్ఎంఇ ఛైర్మన్ వంక రవీంద్ర, క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ సత్రాజు, భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్, ఇన్‌ఛార్జి డిఆర్ఒ దాసిరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భీమవరం : జిల్లా ప్రజలకు ఉద్యోగులు విస్తృత సేవలందించాలని జెసి జెవి.మురళి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జెసి జెండాను ఎగురవేసి, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి మాట్లాడారు. తొలుత కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఒ దుర్గాకిషోర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

భీమవరం కోర్ట్ ఆవరణలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి పి.శ్రీసత్యాదేవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు బి.అప్పలస్వామి, డి.సోని, ఎ.పవన్‌కుమార్, కోర్టు సిబ్బంది, న్యాయవాదుల సంఘం కార్యదర్శి ఎస్‌వి.సత్యనారాయణ, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జెండా వందనం చేస్తున్న కలెక్టర్ ప్రశాంతి

జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు

బెలూన్లు ఎగరవేస్తున్న కలెక్టర్

బిజెపి రైతు వ్యతిరేక విధానాలపై

ఐక్యంగా పోరాడాలి

వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు

ఎపి రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ట్రాక్టర్లు, బైక్ ర్యాలీలు తరలివచ్చిన రైతులు

ప్రజాశక్తి - భీమవరం

బిజెపి ప్రభుత్వం మూడు వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు హామీ అమలుకు, విద్యుత్ చట్ట సవరణ బిల్లు ఉపసంహరణకు, పంటలకు మద్దతు ధర కోసం రైతాంగం ఐక్యతతో ముందుకు వచ్చి మోడీ సర్కార్‌ను గద్దె దింపాలని ఎపి రైతు సంఘాల సమన్వయ కమిటీ పిలుపునిచ్చింది. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా గురువారం జిల్లాలో మూడు ప్రాంతాల్లో ట్రాక్టర్ ర్యాలీలు సాగాయి. పిప్పర నుంచి తాడేపల్లిగూడెం బస్ డిపో వరకూ, మత్స్యపురి నుంచి నరసాపురం వరకూ, పెనుమంట్ర నుంచి జిల్లా కేంద్రం భీమవరం పాతబస్టాండ్ సెంటర్ వరకూ ఈ ట్రాక్టర్ ర్యాలీలు సాగాయి. జిల్లా నలుమూలల నుంచి రైతులు, కౌలు రైతులు, రైతు సంఘాల నాయకులు, చిన్న, సన్నకార రైతులు, వ్యవసాయ కూలీలు, అనుబంధ సంఘాలు ఈ ట్రాక్టర్ ర్యాలీలో భాగస్వాములయ్యారు.

ఈ సందర్భంగా భీమవరం పాత బస్టాండ్ సెంటర్లో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుత్తిగ నరసింహమూర్తి అధ్యక్షతన జరిగిన సభలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేస్తూ రైతుల జీవనాధారంపై దెబ్బకొడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు మోడీ ప్రభుత్వం కట్టబెడుతుంటే కనీసం నోరు మెదపకుండా రాష్ట్రంలో అమలు చేసే విధంగా వైసిపి ప్రభుత్వం తాపత్రయపడడం సిగ్గుచేటని విమర్శించారు. వ్యవసాయంలో అన్ని విధాలా రైతులు నష్టపోతున్నారని, న్యాయం కోసం రైతులు పోరాడాలన్నారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నల్లచట్టాల రద్దుకు ఢిల్లీలో రైతాంగం అలుపెరగని పోరాటం చేసిందని గుర్తు చేశారు. 13 నెలల పాటు ఉద్యమం చేసి 750 మంది రైతులు మరణించారని, దీంతో కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే ఈ హామీ నేటికీ అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. మృతిచెందిన రైతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరినప్పటికీ పట్టించుకోని బిజెపి ప్రభుత్వం సుమారు రూ.10 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేసిందని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, దీనికి ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ రైల్వే జోన్, విశాఖ ఉక్కుపై సిఎం జగన్ ఎందుకు మాట్లాటం లేదని ప్రశ్నించారు. అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు రూ.లక్ష కోట్లు కేటాయించి రైతులకు వినియోగించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయరంగంపై ఆధారపడిన ప్రతిఒక్కరికీ నెలకు రూ.ఐదు వేల అందించాలన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించి రోజుకు రూ.600 వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల హరేరామ్, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మినీడు నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు కార్యచరణ సమితి నాయకులు లంక కృష్ణమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, నాయకులు కేతా సత్యనారాయణ, జ్యోతిబసు, మేడపాటి సుబ్బారావు, బి.వాసుదేవరావు, చైతన్య ప్రసాద్, షేక్ వలి, రైతులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: ఎపి రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పిప్పర నుంచి ముదునూరు, పెంటపాడు మీదుగా తాడేపల్లిగూడెం ఆర్‌టిసి బస్టాండ్ వరకూ ట్రాక్టర్, మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఆర్‌టిసి డిపో వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు ఎపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిర్ల పుల్లాడ్డి అధ్యక్షత వహించారు. ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబూరావు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు. ఈ సభలో ఫార్వర్డ్ బ్లాక్ రైతు సంఘం నాయకులు దండు శ్రీనివాస్‌రాజు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళింగ లక్ష్మణరావు, నాయకులు శ్రీనివాస్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కె.సోమరాజు, సిఐటియు పట్టణ కార్యదర్శి కె.రామకృష్ణ, ఎపి రైతు సంఘం జిల్లా నాయకులు గుత్తుల శ్రీనివాస్, తెలుగు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పాతూరి రాంప్రసాద్ చౌదరి, సిపిఐ పట్టణ కమిటీ సభ్యులు పెనగంటి దుర్గా, రైతు సంఘం నాయకులు బి.లక్ష్మీనారాయణ, బండారు శ్రీనివాసరావు, వంక అప్పారావు, కొవ్వూరు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నరసాపురం : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఢిల్లీ రైతాంగ పోరాటంలో ఇచ్చిన హామీలను అమలు చేసి, వ్యవసాయ చట్టాలను పూర్తిగా రద్దు చేసేవరకూ పోరాటం కొనసాగిస్తామని ఎపి కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.జార్జీ అన్నారు. కిసాన్ మోర్చా పిలుపుమేరకు రిపబ్లిక్ డే సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న రైతు ర్యాలీలో భాగంగా మత్స్యపురి నుండి కొప్పర్రు, లిఖితపూడి, సరిపల్లి, మీదుగా నరసాపురం అంబేద్కర్ సెంటర్ వరకూ ట్రాక్టర్లు, మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్‌లో జరిగిన సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కవురు పెద్దిరాజు మాట్లాడారు. ఈ ర్యాలీలో రైతు, కౌలురైతు, వ్యకాస, సిఐటియు నాయకులు ఎం.త్రిమూర్తులు, జె.శ్రీనివాస్, కె.బాలరాజు, బి.శ్రీనివాస్, జి.నాగేశ్వరరావు, జి.శ్రీరామచంద్రుడు, కె.శ్రీనివాస్, సిహెచ్.వీరబాబు, సిహెచ్.నారాయణమూర్తి, పి.రాము, వి.యాకోబు, బి.జోగేశ్వరావు పాల్గొన్నారు.

ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

సభలో మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్ చినఅమిరం క్యాంపు కార్యాలయంలో గురువారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ దేశాల్లో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వెలుగొందుతున్నట్లు తెలిపారు. అనంతరం పోలీస్ అధికారులకు ఎస్‌పి మిఠాయిలు పంపిణీ చేశారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడి మోసపోకుండా ఉండే విధంగా సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేకంగా నేషనల్ హైవేలపై రాత్రి సమయాలలో వాష్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం వల్ల రహదారి ప్రమాదాలను నివారించగలిగామన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి రవిప్రకాష్

కలెక్టరేట్‌లో గణతంత్ర వేడుకులు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కలెక్టరేట్‌లో గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది వేసిన రంగురంగుల ముగ్గులు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. వివిధ శాఖల్లో ఉత్తమ పనితీరు కనబర్చిన అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

కనువిందు చేసిన పెరేడ్ కవాతులు..

ఫస్ట్ కంటింజెంట్ డిఎఆర్, సెకండ్ కంటింజెంట్ సివిల్, థర్డ్ కంటింజెంట్ ట్రాఫిక్, ఫోర్త్ కంటింజెంట్ ఎఎన్ఎస్, ఫిఫ్త్ కంటిజెంట్ హోంగార్డ్స్, ఫిఫ్త్ కంటిజెంట్ ఎన్‌సిసిలు చక్కటి కవాతును నిర్వహించే అందరిమన్ననలు పొందాయి.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు..

వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భీమవరం సెంట్‌మేరీస్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన జగత్తు శిఖలో జాబిలమ్మ నృత్య ప్రదర్శనకు ప్రథమ బహుమతి, ఎల్‌బి.చర్ల గురుకుల పాఠశాల ద్వితీయ బహుమతి, విస్సాకోడేరు ఐసిడిఎస్ చిన్నారుల నృత్య ప్రదర్శనకు తృతీయ బహుమతి వచ్చింది.

అభివృద్ధి సంక్షేమ, పథకాల శకటాల ప్రదర్శన అద్భుతం

విద్య, వైద్య ఆరోగ్యం, జిల్లా రెవెన్యూ అండ్ ల్యాండ్ సర్వే రికార్డ్స్, రవాణా, పంచాయతీరాజ్, ఉద్యానవనం, మైక్రో ఇరిగేషన్, వ్యవసాయ అనుబంధ రంగాలు, మత్స్య, అగ్నిమాపక, పశు సంవర్ధక, గృహనిర్మాణ, డ్వామా, డిఆర్‌డిఎ శాఖలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై శకటాలను ప్రదర్శించారు. మొదటి బహుమతి వ్యవసాయ, డిఆర్‌డిఎ శాఖలు, ద్వితీయ బహుమతి విద్య, పశుసంవర్ధవక శాఖలు, తృతీయ బహుమతి హౌసింగ్, డ్వామా, ఉద్యానవన అండ్ మైక్రో ఇరిగేషన్ శాఖలకు సంబంధించిన శకటాలు గెలుపొందాయి.

వివిధ పథకాలపై స్టాల్స్ ఏర్పాటు..

డిఆర్‌డిఎ, బిసి కార్పొరేషన్, ఎస్‌సి సేవా సహకార సంఘం లిమిటెడ్, ఏపీ ఎంఐపి, పరిశ్రమలు, స్త్రీ, శిశు సంక్షేమం, మెప్మా, వైద్య ఆరోగ్యం, లీడ్ బ్యాంక్‌లు స్టాల్స్ ఏర్పాటు చేశారు.

జిఒ1 అప్రజాస్వామికం

జిల్లా వ్యాప్తంగా నిరసనలు

ప్రజాశక్తి - భీమవరం

జిఒ1 విడుదల అప్రజాస్వామికమని, తక్షణం ఈ జిఒను రద్దు చేయాలని కోరుతూ వామపక్షపార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల హక్కులను, రాజ్యాంగ సూత్రాలను, రాష్ట్ర హక్కులను కాలరాస్తూ పెత్తనం చలాయిస్తోందన్నారు. దేశంలో అన్ని మతాల ప్రజలు సమానంగా ఉండాలిని హక్కులు కల్పించబడ్డాయని పేర్కొన్నారు. వీటిని బిజెపి ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందన్నారు. సిపిఐ ఏరియా కార్యదర్శి చెల్లబోయిన రంగ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి తమ ఇష్టం వచ్చినట్లు యాక్టులు, జిఒలు తీసుకువచ్చి ఉద్యోగులను, కార్మికులను, పేదలను అణగదొక్కుతున్నాయన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి గోపాలన్ మాట్లాడుతూ హింసకు తావులేకుండా, హక్కులకు భంగం కల్గించకుండా నిరసన తెలిపే హక్కు ప్రజలకు రాజ్యాంగం కల్పించిందని చెప్పారు. ఈ నిషేధిస్తూ తీసుకొచ్చిన జిఒ1ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల నేతలు, ప్రజాతంత్రవాదులు పాల్గొన్నారు.

నరసాపురం: రోడ్లపైన ర్యాలీలు, సభలు, నిరసన కార్యక్రమాలు చేపట్టకూడదంటూ విడుదల చేసిన జిఒ1ని రద్దు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కులను హరించే జిఒ1ని తక్షణం రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు పొన్నాడ రాము, మంచిలి నీలకంఠం, ఎన్.కొండ, బూడిద జోగేశ్వరరావు, పొగాకు నారాయణరావు, పి.మల్లేష్, అందే శ్రీను పాల్గొన్నారు.

పాలకొల్లు: జిఒ1ని నిరసిస్తూ టిడిపి నేతలు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు, నాయకులు జివి, గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, కడలి గోపి, అంగర చిన్న, మాతా రత్నరాజు, పిసిని రాము పాల్గొన్నారు

ఆందోళన చేస్తున్న వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు

పాలకొల్లులో పందుల స్వైరవిహారం

వైరస్‌తో పందుల మృతితో నానావస్థలు

ప్రజాశక్తి - పాలకొల్లు

పట్టణంలో కొంతకాలంగా పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పట్టణంలో పారిశుధ్య పరిస్థితులు మున్సిపాల్టీకి పెద్ద సమస్యగా మారాయి. నాలుగేళ్లుగా మున్సిపల్ పాలకవర్గం లేకపోవడం, మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సమస్య పెరిగిపోయింది. ప్రస్తుతం వైరస్‌తో పందులు చనిపోవడంతో ప్రజలు తీవ్ర దుర్వాసనతో సతమతమవుతున్నారు. రోజూ 30కు పైగా పందులు తీయడం పారిశుధ్య కార్మికులకు తీవ్ర సమస్యగా మారింది. 26వ వార్డులో నిర్మాణంలో ఉన్న మున్సిపల్ ఓవర్ హెడ్‌ట్యాంకు వద్ద ఒకేసారి మూడు పందులు చనిపోయాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పందులు ఎందుకు చనిపోతున్నాయో అధికారులకు అర్థం కావడం లేదు. పందులు పెంచితే పెంపకందారులకు ఆదాయం, చనిపోతే తమకు తీవ్ర సమస్య అవుతోందని పారిశుధ్య కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ప్రజలు డెంగ్యూ వంటి అనేక రోగాలతో లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. పాలకొల్లు మున్సిపల్ కొత్త కమిషనర్‌గా శేషాద్రి ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఆయనైనా ఈ సమస్యపై దృష్టి సారించి పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

పాలకొల్లులో సంచరిస్తున్న పందులు

అర్హులందరికీ సంక్షేమ ఫలాలందించడమే కర్తవ్యం

ప్రజాశక్తి - నరసాపురం

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించమే ప్రథమ కర్తవ్యమని సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ అన్నారు. గురువారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సబ్ కలెక్టరు కార్యాలయంలో సబ్ కలెక్టరు సూర్యతేజ జాతీయ జెండాను ఎగురవేసి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు, దళారీ వ్యవస్థ రూపు మాపేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంచి ఫలితాలు సాధించాయన్నారు. జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష పథకంలో భాగంగా జరుగుతున్న రీ సర్వే చరిత్రాత్మకమని తెలిపారు. లీజు పూర్తి చేసుకున్న దర్భరేవు కంపెనీ భూములు 1602 మంది రైతులకు 1754 ఎకరాల భూమిని ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. గడిచిన రెండు నెలల్లో 1400 మంది రైతులకు పంపిణీ చేశామన్నారు. నరసాపురం డివిజన్ పెనుగొండ, యలమంచిలి, ఆచంట మండలాల్లో 836 ఎకరాల లంక భూములను సాగుదారులకే పట్టాలు ఇవ్వడానికి నిశ్చయించినట్లు తలెఇపారు. మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాల్లో కంచి వేశారని, వాటిని తొలగించామని తెలిపారు. స్పందనలో వచ్చిన ప్రతి ఫిర్యాదునూ పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏకైక తీర ప్రాంతం అయిన నరసాపురం నియోజకవర్గం, డివిజన్‌లో చిన్న, చిన్న సమస్యలను అధిగమించుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దాతలు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - ఆచంట

విద్యార్థి స్థాయి నుంచే క్రమశిక్షణతో మెలగాలని ఆలీవర్స్ యూత్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కె.మనోజ్ కుమార్ అన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా భవిష్యత్‌లో జరిగే పోటీ పరీక్షలకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్‌ను పూర్వ విద్యార్థుల సహకారంతో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు గురువారం అందజేశారు. అనంతరం గత సంవత్సరం పదో తరగతిలో మెరిట్ సాధించిన సుమారు నలభై మంది విద్యార్థులకు కేదార్, కరుగోరుమిల్లి ఉన్నత పాఠశాలల్లో దాతల చేతుల మీదుగా పోటీ పరీక్షల పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలీవర్స్ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు వినయ్‌సాయి, నీలిమ, కావ్య, సోఫియా, మారేశ్వరరావు పాల్గొన్నారు.

గూడెంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

వైద్యం చేయించుకునే విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ బొర్రగడ్డ బంగారయ్య అన్నారు. గురువారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మాధవరంలో తాడేపల్లిగూడెం శ్రీస్టార్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మాజీ సైనికులు బొల్లం వీరయ్య, గోడ సుందరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ బంగారయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. పేదలకు వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. స్టార్ హాస్పటల్ అధినేత గరిమెళ్ల కళ్యాణ రవిశంకర్ మాట్లాడుతూ పేదలకు రాయితీతో కూడిన వైద్యం అందిస్తామన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో వైద్యులు సయ్యద్ హుస్సేన్, వల్లభనేని రామ కిషోర్ చౌదరి వైద్య సేవలందించారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

'లోకేష్ పాదయాత్ర విజయవంతం చేయాలి'

ప్రజాశక్తి - పాలకొల్లు

లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో టిడిపి నేతలు 400 కొబ్బరికాయలు కొట్టారు. కుప్పం నుండి అరసవిల్లి వరకూ 400 రోజులు 4000 కిలోమీటర్లు లోకేష్ చేపట్టే పాదయాత్ర దిగ్విజయం కావాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కడలి గోపి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు, కోడి విజయభాస్కర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ శివ

ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి - కాళ్ల

సీసలిలోని శిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక సత్య వ్రతాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి యాత్రికులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. ఉండి మాజీ ఎంఎల్ఎ శివరామరాజు సీసలి సాయిబాబాను దర్శించుకున్నారు. ట్రస్ట్ బోర్డు ఛైర్‌పర్సన్ తోరం అనంతలక్ష్మి సత్యవతీ దేవి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

విద్యుత్ లైన్ల మరమ్మతులు నిమిత్తం ఈ నెల 27వ తేదీ శుక్రవారం హౌసింగ్ బోర్డు సబ్‌స్టేషన్, పాతూరి సబ్‌స్టేషన్ కొండయ్యచెరువు సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రజలకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎపిఇపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎన్.వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ వినియోగదారులు సహకరించాలని కోరారు.

సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాస్

పాలకొల్లులో ఫౌంటేన్ ప్రారంభం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు లాకుల వద్ద మున్సిపల్ నిధులు రూ.30 లక్షలతో వాటర్ ఫౌంటేన్ ఏర్పాటు చేశారు. దీన్ని గురువారం జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాలకొల్లుకు ఈ ఫౌంటేన్ కొత్త అందాలు సంతరించుకుందని తెలిపారు. పట్టణంలో మరో 3 వాటర్ ఫౌంటేన్లు నిర్మాణంలో ఉన్నాయని, మున్సిపల్ విద్యుత్ ఫోల్స్‌ను అందంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి కమిషన్ సభ్యులు ఆనంద ప్రకాష్, దత్తాత్రేయ వర్మ, అడబాల వెంకటరమణ పాల్గొన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి - పెనుమంట్ర

తన తల్లి కనిపించడం లేదంటూ ఓ వ్యక్తి ఫిర్యాదు చేశాడని ఎస్ఐ బి.సురేంద్ర కుమార్ తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం. పొలమూరు గ్రామానికి చెందిన గొల్ల చంద్రకుమారి (45) ఈ నెల 21వ తేదీన ఇంటి నుంచి యలందుర్రు వెళ్లి వస్తానని కొడుకు సుభాష్‌తో చెప్పిందని తెలిపారు. అయితే ఆమె మానసిక పరిస్థితి సరిగా లేదని, ఇప్పటి వరకూ తిరిగి రాకపోవడంతో ఆమె కొడుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేశామని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

ఎండు గడ్డి కొరత..!

యంత్రాలతో కోతలే కారణం
రైతుల అవస్థలు

ప్రజాశక్తి - కాళ్ల

పల్లెల్లో సైతం పశుగ్రాసానికి డిమాండ్ పెరిగింది. మండలంలో ఏటా క్రమంగా వరిసాగు తగ్గుతుండడం, యంత్రాలతో వరి కోతలు కోయడం వల్ల పశు గ్రాసం కొరత ఏర్పడింది. దీంతో రైతులకు పశు పోషణ కష్టంగా మారింది. చేసేది లేక పలుచోట్ల రైతులు పశువులను అమ్మేస్తున్నారు.

ఇతర జిల్లాల నుంచి దిగుమతి..

వరి చేలను యంత్రాలతో కోయడంతో మండలంలో పలు ప్రాంతాల్లో పశుగ్రాసం కొరత అధికంగా ఉంది. దీంతో ఇతర జిల్లాల నుంచి గడ్డిని దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఎకరా విస్తీర్ణంలోని గడ్డి ధర రూ.8 వేలకు పైనే పలుకుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేసేది లేక కృష్ణ, గుంటూరు జిల్లాల నుంచి గడ్డిని దిగుమతి చేసుకుంటున్నామని వాపోతున్నారు.

ఎండు గడ్డి ట్రాక్టర్

అధిక ధరకు కొంటున్నాం..

కొల్లి నాగ శ్రీనివాస్, రైతు, దొడ్డనపూడి

అధిక ధర చెల్లించి గడ్డి కొనుగోలు చేయాల్సి వస్తోంది. పశువుల పెంపకానికి గడ్డి దొరకడం లేదు. కొన్ని చోట్ల దొరికినా అధిక రేటు చెబుతున్నారు. ట్రాక్టర్ల యజమానులు ఎంత ధర చెబితే అంత ధర చెల్లించుకోవాల్సి వస్తోంది. ప్రస్తుతం పశువుల పెంపకం కష్టంగా మారింది.

సమగ్ర పంటల బీమా అమలు చేయాలి

ప్రజాశక్తి - పెనుమంట్ర

రైతులకు మేలు చేసే విధంగా సమగ్ర పంట బీమా పథకం అమలు చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల హరేరామ్ తెలిపారు. అన్ని పంటలకు స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలని కోరుతూ గురువారం రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పెనుమంట్ర నుండి భీమవరం పాత బస్టాండ్ వరకూ చేపట్టిన ట్రాక్టర్ ర్యాలీ విజయవంతం చేశారు. మండలం నుంచి సుమారు 80 ట్రాక్టర్లపై ర్యాలీకి వెళ్లినట్టు తెలిపారు. రైతులు ప్రకృతి వైపరీత్యాల కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారని, వారికి మేలు చేసే విధంగా సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయాలని కోరారు.

పెనుగొండలో నేతల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సభ్యులు

పాలకోడేరులో విద్యార్థినులకు స్వీట్లు పంచుతున్న ఎంపిపి చంటిరాజు

వీరవాసరంలో..

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - వీరవాసరం

మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఉమామహేశ్వరావు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సుందరాజు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని, వైస్ ఎంపిపి అడ్డాల రాము, కందుకూరి విజయకుమారి, కొల్లేపర శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఉమామహేశ్వరావు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సుందరాజు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని, వైస్‌ఎంపిపి అడ్డాల రాము, కందుకూరి విజయకుమారి, కొల్లేపర శ్రీనివాస్ పాల్గొన్నారు.

నరసాపురం : వైఎన్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ హాజరై మాట్లాడారు. భావితరానికి విద్యార్థులే వెన్నెముక అని తెలిపారు. అనంతరం కళాశాల సామాజిక సేవా విభాగం ఆధ్వర్యంలో స్వయంకృషి కేంద్రంలో శిక్షణ పొందిన పది మంది మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చినమిల్లి సత్యనారాయణరావు, కళాశాల కోశాధికారి పోలిశెట్టి శ్రీరఘు రామారావు, జూనియర్ కాలేజీ కరస్పాండంట్ అందే రామ్‌సతీష్, కళాశాల ప్రిన్సిపల్ ఎపి వి.అప్పారావు పాల్గొన్నారు.

పెనుమంట్ర: గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ దండు అశోక్‌వర్మ తమ కార్యాలయం వద్ద విఆర్‌ఒ, సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ పూర్ణ బాబ్జి ఆధ్వర్యంలో ఎంపిపి కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసు) జెండాను ఎగురవేశారు. పోలీస్ సిబ్బందితో ఎస్ఐ సురేంద్ర కుమార్ జెండాను ఎగురవేశారు. మార్టేరు వ్యవసాయ పరిశోధన స్థానంలో శాస్త్రవేత్తల బృందం ఆధ్వర్యంలో ఎడిఆర్ ఎం.భరతలక్ష్మి జెండాను ఎగురవేశారు.

అత్తిలి : ఎంపిడిఒ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎంపిపి మక్కా సూర్యరావు ఆధ్వర్యంలో ఎంపిడిఒ వివివిఎస్ రామారావు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్‌పి కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ హబ్బీబుద్దీన్, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

కాళ్ల : కాళ్లలోని పలు కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పంచాయతీల వద్ద, వివిధ స్కూళ్లలో సర్పంచులు, పిఎంసి ఛైర్మన్ల ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణలు నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కృష్ణారావు, ఎంపిడిఒ కార్యాలయంలో జి.స్వాతి, వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి జయ వాసుకి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఏలూరుపాడు హైస్కూల్లో ఎస్‌ఎ-1 పరీక్షల్లో ప్రతిభ సాధించిన విద్యార్థులకు, డిక్షనరీ స్కిల్, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి ఎంపిటిసి చిన్నాపరపు రాంబాబు, గ్రామ పెద్ద మంతెన రామకృష్ణంరాజు బహుమతులు అందజేశారు.

భీమవరం : భీమవరం నియోజకవర్గ టిడిపి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి జాతీయజెండాను ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, డ్వాక్రా, అంగన్వాడీ సంఘాల రాష్ట్ర ప్రధానకార్యదర్శి మెరగాని నారాయణమ్మ పాల్గొన్నారు.

ఆచంట : ఎందరో త్యాగమూర్తుల త్యాగాలతో సిద్ధించిన స్వతంత్ర స్వేచ్ఛ ఫలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ఎంపిడిఒ జగన్నాధరావు, ఇన్‌ఛార్జి తహశీల్దార్ రాజలక్ష్మి అన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ఇన్‌ఛార్జి తహశీల్దార్ రాజలక్ష్మి, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ జగన్నాధరావు, సొసైటీ వద్ద వైట్ల శారదా దేవి జాతీయ పతాకాలను ఎగరవేశారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్ కుమార్, సర్పంచులు కోట సరోజినీ వెంకటేశ్వరరావు, సుంకర సీతారాం, జక్కంశెట్టి చంటి పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని కోడేరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు సరెళ్ల శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో కోడేరు గ్రామ యూత్ అధ్యక్షులు సరిపల్లి

పెనుమంట్ర : జెండా ఎగురవేస్తున్న తహశీల్దార్ దండు అశోక్‌వర్మ

వెంకటరత్నం, ఉపాధ్యక్షులు కోటచిట్టి సత్య, మండల కార్యదర్శి యలమల్లి మధు పాల్గొన్నారు. కొడమంచిలిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షులు సుంకర సీతారామ్ మాట్లాడారు. అనంతరం 10వ తరగతి ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి యల్లమెల్లి బేబీ రాజేష్, చిలుకూరి నరేంద్ర, సొసైటీ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : స్థానిక బాలికల హైస్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఇన్‌ఛార్జి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డివైఇఒ రవీంద్ర భారతి విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. డైమండ్స్ లయన్స్ క్లబ్ వారి సహకారంతో విద్యార్థులకు పౌష్టికాహారం అందజేశారు. అలాగే స్పిరిట్ లయన్స్ క్లబ్ వారి సౌజన్యంతో బుక్స్ స్టేషనరీ అందించారు. ఈ కార్యక్రమంలో స్పిరిట్ లయన్స్ అధ్యక్షులు నూకల విజయ భారతి, డైమండ్స్ లయన్స్ డైరెక్టర్ రమ్య సాయి ప్రసాద్ పాల్గొన్నారు. పడాలలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ విగ్రహానికి విద్యా కమిటీ చైర్మన్ గంగా భవాని, ఉపాధ్యాయులు నివాళు లర్పించారు. శశి ఇంజినీరింగ్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శశి విద్యాసంస్థల అధినేత బూరుగుపల్లి గోపాలకృష్ణ మాట్లాడారు.

భీమవరంరూరల్ : గణతంత్ర వేడుకల్లో చిన్నారుల ప్రదర్శనలను ప్రాంగణంలో కలెక్టర్‌తో పాటు ప్రతి ఒక్కరినీ ఆహ్లాదపరిచే వాటిలో ఐసిడిఎస్ విస్సాకోడేరు ప్రాజెక్టు ఆధ్వర్యంలో చిన్నారులు కోలాట ప్రదర్శనలో కృష్ణుడు వేషధారణలో పిల్లనగ్రోవి పడకుండా ఉండేందుకు దానికి లాలీపాప్ ఆకట్టుకుంది. అలాగే బోర్డు స్కూల్ విద్యార్థులు అంబేద్కర్‌పై చేసిన ప్రదర్శన జాతీయ జెండా మధ్యలో అంబేద్కర్ బాగుంది.

తణుకురూరల్: దేశంలో రాజ్యాంగంపై దాడులు జరుగుతున్నవని, వాటిని ప్రజలంతా ఐక్యంగా తిప్పికొట్టాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామన మునిస్వామి, పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు కౌరు వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, పౌర హక్కుల సంఘం ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘం ఆధ్వర్యంలో జిఒ నెం.1 రద్దయ్యే వరకూ పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పివి ప్రతాప్, సిపిఐ ఏరియా కార్యదర్శి బొద్దాని నాగరాజు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను అందరూ కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ అడ్డగర్ల అజయకుమారి, ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఏజెంట్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పిఎల్ నర్సింహారావు, జనసేన నాయకులు మణికంత, సాయికుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఇల్లిందరపర్తి సత్యనారాయణ, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు కె.నాగరత్నం, ఉప్పల వెంటకటేశ్వరరావు పాల్గొన్నారు.

నరసాపురం : సబ్‌కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. నరసాపురం సబ్ కలెక్టరు ఎం.సూర్యతేజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

మొగల్తూరు : రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ జి.అనిత కుమారి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఆర్‌సి ఆనంద్‌కుమార్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ వీరబాబు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యాలయాల వద్ద కార్యదర్శులు, ప్రయివేటు పాఠశాలల వద్ద సెక్రటరీ అండ్ కరస్పాండెంట్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

తణుకురూరల్ : ఎస్‌కెఎస్‌డి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ చిట్టూరి సత్యఉషారాణి, జాయింట్ సెక్రటరీ చిట్టూరి వెంకటకృష్ణారావు పాల్గొన్నారు. రూట్స్‌లో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. జిల్లా కేంద్ర ఆసుపత్రి వైద్యనిపుణురాలు వి.అరుణ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బెస్ట్ అకడమిక్ పెరఫార్మెన్స్ విద్యార్థులకు మెమెంటో, సర్టిఫికెట్లు అందజేశారు. పది ఫలితాల్లో 586 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచిన వి.లక్ష్మీఅంజన, ఎన్‌వి.దీప్తికి రూ.20,000 నగదు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు ఎల్‌కె.త్రిపాఠి, ఎన్.సుధాకర్ వర్మ, బి.విద్యాకాంత్, ప్రిన్సిపల్ టి.సంధ్య, పద్మజ పాల్గొన్నారు.

ఉండి : మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివద్ధి అధికారి అడబాల వెంకట అప్పారావు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎం.రవీంద్రకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.

పాలకొల్లు రూరల్ : లంకలకోడేరు పిహెచ్‌సిలో డాక్టర్ నవ్య జీవన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అందరం ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సిహెచ్ శ్రీనివాస్, ఫార్మా సిస్టమ్ పి.వెంకటస్వామి, కె.ప్రభాకర్, ఆరోగ్య విస్తరణాధికారి పాల్గొన్నారు.

పాలకోడేరు : మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మురళీగంగాధర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా ఎంపిపి భూపతిరాజు సత్యనారాయణ (చంటి రాజు) హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప ఎంపిపిలు నరేష్, ఆదాడ లక్ష్మీతులసి, కార్యాలయ సూపరింటెండెంట్ సత్యనారాయణ రాజు, కంప్యూటర్ ఆపరేటర్ రామకృష్ణ పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో షేక్ హుస్సేన్ జెండాను ఆవిష్కరించారు. శృంగ వృక్షం, పెన్నాడ, గొరగనమూడి, విస్సాకోడేరు సచివాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు వెంకటరాజు, లక్ష్మి, పోలయ్య, జార్జ్ ప్రసాద, పాలకోడేరు పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ సిహెచ్ రామచంద్రరావు జెండాను ఆవిష్కరించారు.

పాలకొల్లు : మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ టిఆర్ఎస్ శేషాద్రి జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీర్ సాంబశివుడు, టిపిఎస్ వీరబ్రహ్మం, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసరాజు, చందక కుమార్ రాజా, మేనేజర్ ముచ్చర్ల ప్రసాద్ పాల్గొన్నారు. ఛాంబర్ కళాశాలలో ఛాంబర్ అధ్యక్షులు కారుమూరి నరసింహారావు జెండాను ఆవిష్కరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సెక్రటరీ కలిదిండి రామరాజు, ప్రిన్సిపల్ డి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. మాంటిస్సోరి జూనియర్ కళాశాలలో ఎస్‌సి కమిషన్ సభ్యులు ఆనంద ప్రకాష్ జెండాను ఆవిష్కరించారు. మాజీ ఎంఎల్ఎ మేకా శేషుబాబు, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ పాల్గొన్నారు. సన్ షైన్ స్కూల్లో కరస్పాండెంట్ పాపారావునాయుడు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు యడ్ల శివాజీ పతాకావిష్కరణ చేశారు. వైసిపి కార్యాలయం వద్ద జెడ్‌పి ఛైర్మన్ కారు శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు.

ఉండి : ప్రతి విద్యార్థీ దేశభక్తిని పెంపొందించుకోవాలని కలిసిపూడి, అర్థమూరు గ్రామాల ఎంపిటిసి, మానవత మండల అధ్యక్షుడు దంగేటి రామలింగేశ్వరరావు అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలిసిపూడిలోని మండల పరిషత్ ప్రత్యేక పాఠశాల విద్యార్థులకు మానవత ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెనుగొండ : మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ గురుమూర్తి రెడ్డి, సర్పంచి శ్యామలా సోనీ జెండాను ఆవిష్కరించారు.

అధికారులకు ఉత్తమ పురస్కారాలు

ప్రజాశక్తి - ఉండి

పెదపుల్లేరు గ్రామ రెవెన్యూ అధికారిగా ఉత్తమ సేవలందించిన విఆర్‌ఒ దాసు గురువారం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ ఈ అవార్డుతో తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. గ్రామంలో జగనన్న భూ శాశ్వత హక్కు, భూ రక్షా పథకాన్ని సమర్థవంతంగా పూర్తి చేసేందుకు తోడ్పడిన సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. దాసును అధికారులు, గ్రామ పెద్దలు అభినందించారు.

పెనుమంట్ర : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమవరంలో కలెక్టర్ పి.ప్రశాంతి చేతుల మీదుగా మండలంలోని పలువురు అధికారులు పురస్కారాలు అందుకున్నారు. వారిలో ఎస్ఐ బి.సురేంద్రకుమార్, ఎంపిడిఒ వి.పూర్ణబాబ్జి, ఐసిడిఎస్ సిడిపిఒ మేరీ ఎలిజిబెత్ ఉత్తమ సేవా అవార్డు, నత్తారామేశ్వరానికి చెందిన ప్రముఖ శిల్పి కరుణాకరణ్ వడయార్ ఎక్సలెన్స్ అవార్డు పొందారు. వారిని తోటి అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. అగ్రికల్చర్ ఎఇఒ ఎన్.సత్యనారాయణ, నెలమూరు డిజిటల్ అసిస్టెంట్ జి.రవి, జుత్తిగలో వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు డి.హైమావతి, సర్వేయర్ కర్రి చల్లారెడ్డి, సత్యవరం ఇంజినీరింగ్ అసిస్టెంట్ కె.లీలా సత్యవర్మ, వెలగలుకె విఆర్‌ఎ బి.గంగాధర్, పెనుమంట్ర పిహెచ్‌సి డాక్టర్ లావణ్య అవార్డులు అందుకున్నారు.

పాలకొల్లు రూరల్: ఉత్తమ సేవలందించినందుకు గాను లంకలకోడేరు పిహెచ్‌సి డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్ ఉత్తమ వైద్యాధికారి అవార్డు అందుకున్నారు. ఏలూరులో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్

కాళ్ల : కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకుంటున్న హౌసింగ్ ఎఇ ఆంజనేయరాజు



ఉండి : కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న విఆర్‌ఒ దాసు

ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నా బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు.

సమాచార శాఖ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు

భీమవరం: కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సమాచార శాఖ సిబ్బంది వీడియోగ్రఫీ, ఫొటోగ్రఫీలో ప్రతిభ కనబర్చిన దేవరకొండ సోమరాజు, రెడ్డి వైశాలీకి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి చేతులమీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సమాచార శాఖ సహాయ సంచాలకులు దాసరి నాగార్జున్ మాట్లాడుతూ కష్టించి పనిచేస్తే ఏ రంగంలోనైనా గుర్తింపు వస్తుందన్నారు. సిబ్బంది శక్తి మేరకు పనిచేసి సమాచారశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది టి.నాగేశ్వరరావు, ఎన్.వెంకటేశ్వరరావు, కెటిఎంకె సత్యనారాయణ రాజు, సిహెచ్ శ్రీనివాస్ నెహ్రూ అభినందించారు.

తాడేపల్లిగూడెం : పెదతాడేపల్లిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ బి.రాజారావు గురువారం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి చేతులమీదుగా ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు అందుకున్నారు. గతంలో ప్రిన్సిపల్ రాజారావు ఉత్తమ ప్రిన్సిపల్ ఐదుసార్లు ఉమ్మడి పశ్చిమగోదావరి కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. గత సంవత్సరం టీచర్స్ డే సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతులమీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ, మౌలిక వసతులు, క్రీడల్లో నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం, 10వ తరగతి ఫలితాలు సాధించడంలో చేసిన కృషి ఫలితంగా ఈ అవార్డు తనకు లభించిందని ప్రిన్సిపల్ రాజారావు తెలిపారు. పరేడ్‌లో పాల్గొన్న గురుకుల విద్యార్థుల బ్యాండ్‌కు ఉత్తమ ప్రదర్శన అవార్డు అందుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నుంచి 5వేల రూపాయల నగదు అందజేశారు.

మొగల్తూరు: మండల ప్రజలకు విశేష సేవలందించినందుకు గాను పలువురు అధికారులు ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. గురువారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తహశీల్దార్ జి.అనితకుమారి, డిప్యూటీ తహశీల్దార్ జి.నరేష్‌కుమార్, హౌసింగ్ ఎఇ ఫణీంద్ర జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.

కాళ్ల : గణతంత్ర దినోత్సవ సందర్భంగా కాళ్ల గృహ నిర్మాణ శాఖ ఎఇ పి.ఆంజనేయరాజు కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభా అవార్డును గురువారం అందుకున్నారు. గృహ నిర్మాణ శాఖ ప్రగతి అధికారి పనితీరును గుర్తించి ఈ అవార్డు అందజేశారు. ఆంజనేయరాజు ఈ అవార్డు అందుకోవడం పట్ల గృహ నిర్మాణ శాఖ జిల్లా అధికారులు, ఎంపిపి పి.శిరీష, ఎంపిడిఒ స్వాతి, మండల స్థాయి అధికారులు హర్షం వ్యక్తం చేశారు.